ఆరోగ్యకరమైన జీవనానికి క్రీడలు దోహదం

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: మన ఆరోగ్యం మనం కాపాడు కోవడానికి వ్యాయామం, క్రీడలు దోహద పడతాయని రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం మండలంలోని ఎల్బీచర్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సచివాలయాల పరిధిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముగింపు సభలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సచివాలయాల పరిధిలో గెలుపొంది మండల స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడలు గెలుపొందిన వారికి ఈ నెల 10 నుంచి 23 వరకూ మండలస్థాయిలో క్రీడలు నిర్వహిస్తామన్నారు. క్రీడలను నరసాపురం మండలం సీతారాంపురం స్వర్ణాంధ్ర కళాశాల, ఎల్బీచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాల్లో నిర్వహిస్తారని వివరించారు. మండల స్థాయిలో జరిగిన పోటీల్లో గెలుపొందిన వారంతా నియోజకవర్గ స్థాయి, తరువాత జిల్లా స్థాయి, ఫైనల్‌గా రాష్ట్రస్థాయిలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి యువతలో ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, బొక్కా రాధాకృష్ణ, చల్లా రావు, దొంగ మురళీ తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీచర్లలో క్రీడాకారులను అభినందిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



లక్ష్మణేశ్వరంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

రహదారుల అనుసంధానంతో నరసాపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది రూపురేఖలు మారనున్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని లక్ష్మణేశ్వరం నుంచి ధర్బరేవు, సారవ నుండీ వేములదీవి కరిశెట్టిపాలెం వరకూ రూ.3 కోట్లతో నిర్మించే బీటీ రోడ్లకు లక్ష్మణేశ్వరంల గొల్లల వంతెన వద్ద, సారవ గ్రామంలోనూ శనివారం ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో అన్ని రోడ్ల అభివృద్ధికి ఈ సంవత్సరం రూ.100 కోట్లు నిధులు కేటాయించామని, ఇవి అన్ని టెండర్ల పూర్తి అయ్యి పనులు మొదలు పెట్టి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. లక్ష్మణేశ్వరం నుంచి పితాని మెరకకు, రామన్న పాలెం, ఎల్బీచర్ల, తూర్పుతాళ్ల రోడ్డు, సారవ, వేములదీవి రోడ్డు, ధర్బరేవు, వేములదీవి వెళ్లే నాలుగు రోడ్లకు నిధులు మంజూరు చేసుకుని పనులు మొదలు పెట్టామన్నారు. ఇప్పటికే పనులు ప్రారంభమై వివిధ దశల్లో ఉన్న ఈ రోడ్లు అన్నీ సంక్రాంతి పండగలోపు పూర్తి చేస్తామన ఇపేర్కొన్నారు. సారవ నుంచి లక్ష్మణేశ్వరం, నరసాపురం ప్రధాన రహదారి చర్చి వరకూ ఉన్న రోడ్డు టెండర్లు పిలిచామని, ఈ నెల 13న టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, వైస్‌ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, సర్పంచ్‌లు కైల లావణ్య, తిరుమాని వెంకట్రాజు, గుబ్బల యమున, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీశ్రీనివాస్, పులపర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నరసాపురం: రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీసెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్ ముదునూరిని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవుల అభివృద్ధి, సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టిందన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా ప్రాధాన్యం కల్పించారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో క్రైస్తవులు వైఎస్సార్‌సీపీకి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కూడా అదే ఒరవడి కొనసాగించాలని సూచించారు.

ఉత్సాహంగా పింఛన్ల పంపిణీ



యలమంచిలి: బాడవలో పింఛన్లు పంపిణీ చేస్తున్న కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇలపకుర్తి లక్ష్మీ నరసింహారావు



పెనుగొండ: కొడమంచిలిలో కొత్త ఫించన్లను పంపిణీ చేస్తున్న సీతారామ్



పోడూరు: గుమ్మలూరులో కిడ్నీబాధితుడు చెల్లబోయిన రవీంద్రకు పింఛను సొమ్ము అందిస్తున్న సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్

యలమంచిలి: గ్రామాల్లో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా జరుగుతుందని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇలపకుర్తి లక్ష్మీ నరసింహారావు అన్నారు. బాడవ గ్రామంలో శనివారం నూతన పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యలమంచిలి మండలానికి 218 కొత్త పింఛన్లు మంజూరు కాగా పాత పింఛన్లతో కలిపి మొత్తం 10,600 పింఛన్లు అయ్యాయన్నారు. మండలంలో ఈ నెల రూ. 3కోట్ల 5 లక్షలు పంపిణీ చేసినట్లు ఆమె వివరించారు. అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. ప్రజలంతా పాలనలో వచ్చిన మార్పులను గమనించి వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరొకసారి గెలిపించాలని ఆమె కోరారు.

పెనుగొండలో...

పెనుగొండ దేశంలోనే ఎక్కువ పింఛన్ నగదును అవ్వాతాతలకు అందించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి కళ్లల్లో ఆనందాన్ని నింపారని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ కొనియాడారు. కొడమంచిలిలో కొత్త గా మంజూరైన పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. ఆచంట మండలంలో 8 వేలకు పైగా లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నారనానరు. అర్హులైన 137 మంది కొత్తవారికి పింఛన్లు పారదర్శకంగా మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పోలిశెట్టి వనమరాజు, రొక్కాల రాజ్‌కుమార్, భవానీ, పిఅరుణ కుమార్ పాల్గొన్నారు.

కిడ్నీ బాధితులకు అండ

పోడూరు: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కిడ్నీబాధితులకు నెలకు రూ.10 వేల పింఛను అందజేస్తూ వారికి అండగా నిలుస్తుందని గుమ్మలూరు సర్పంచ్ గొట్టుముక్కల సోనియారమేష్ అన్నారు.గ్రామానికి చెందిన చెల్లబోయిన రవీంద్ర కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. రవీంద్ర గురించి సర్పంచ్ సోనియా రమేష్ మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుజు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కృషితో రవీంద్రకు రూ.10 వేల ఫించను మంజూరైంది. ఈ సందర్భంగా సర్పంచ్ సోనియా రమేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందించడంతో పాటు కిడ్నీబాధితులకు పింఛను అందజేస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబరు కొండేటి వెంకటేశ్వరరావు, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలో విద్యార్థి ప్రతిభ



యామినిని అభినందిస్తున్న వడలి జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు

పెనుగొండ: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో వడలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎ.యామిని ద్వితీయ బహుమతిని గెలుచుకొన్నట్లు ప్రధానోపాధ్యాయుడు బచ్చు లక్ష్మీ నరసింహమూర్తి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహ/ ంచిన సమావేశంలో ఆమెను అభినందించారు. బహుమతితని జేసీ ఎస్ రామ్ సుందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కె.దుర్గారావు, విద్యా కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అద్దేపల్లి సేవలు అభినందనీయం

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థుల కష్టాలను తెలుసుకుని వారి కోసం మన ఊరిలోనే కళాశాలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో వెంటనే స్పందించి నాడు ఏఎస్‌ఎన్ఎం కళాశాల నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందించిన విద్యా దాత, స్వాతంత్ర సమరయోధులు, మాజీ శాసనసభ్యులు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి సేవలు అభినందనీయమని ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీకే మల్లేశ్వరరావు అన్నారు. శనివారం అద్దేపల్లి సత్యనారాయణమూర్తి జయంతి సందర్భంగా అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలువురు వక్తలు అద్దేపల్లి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీబొమ్మల సెంటర్ ఏనుగుల మేడ వద్ద ఉన్న అద్దేపల్లి సత్యనారాయణ విగ్రహానికి, కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమణకుమార్, అద్దేపల్లి మోహనదాస్, గాదె సుబ్బారావు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి సత్యనారాయణమూర్తి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో...

పాలకొల్లు అర్బన్: శ్రీ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రైస్‌మిల్లును విక్రయించి పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి కృషి చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి సేవలు ప్రశంసనీయమని వైఎస్సార్ సీపీ నాయకుడు ముచ్చర్ల శ్రీరామ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు అన్నారు. పాలకొల్లు పట్టణంలో శనివారం దివంగత మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి జయంతి నిర్వహించారు. పలువురు అద్దేపల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జేసీఎస్ అధికార ప్రతినిధి ఖండవల్లి వాసు, పార్టీ నాయకులు రావి నాగేశ్వరరావు, రామాంజుల పెదమధు, పీటర్‌సన్ చిన్ని, బాకూరి సత్య నిరంజన్, బండి రమేష్, ఇజ్జాడ చినబాబు, కొరగింజల శ్రీనివాస్, యడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అతిగా ఎరువులు వాడితే అనర్థం

పెనుగొండ: కూరగాయ పంటలపై విచక్షణా రహితంగా పురుగుమందల వాడడం వల్ల ప్రజల ఆరోగ్యం పాడైపోతుందని మార్టేరు ప్రాంతీయ వరి పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ భరతలక్ష్మీ అన్నారు. వరి పరిశోధనా స్థానం దత్తత గ్రామమైన పెనుగొండ మండలం చినమల్లంలో శనివారం పోషకాహార భద్రతలో పెరటి తోటల పాత్ర అంశంపై మార్టేరు వరి ప్రాంతీయ పరిశోధనా స్థానం, ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో పాల్గొన్నారు. గ్రామీణ మహిళలు ఇంటి ఆవరణలో పెరటి కూరగాయలను పెంచుకోవడం వల్ల ఆరోగ్య వంతమైన ఆహారం తీసుకొనే అవకాశం కలుగుతుందన్నారు. చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్లమధుమేహం, ఊబకాయం వంటి సమస్యలను తగ్గించుకోవచ్చునన్నారు. మహిళలు ఖాళీ సమయాలను సద్వినియోగం చేసుకోవడానికి టైలరింగ్, పుట్టగొడుగుల పెంపకం,చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులతయారీ వాటి పై అవగాహన పెంచుకోవాలన్నారు. డాక్టర్ ఎస్ మల్లి ఖార్జునరావు మాట్లాడుతూ ఎస్సీ ఉప ప్రణాళికలో భాగంగా ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో 100 మంది ఎస్సీ మహిళలకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్‌డే బోరా మెస్సియానా, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంవీ కృష్ణాజీ, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.



చినమల్లంలో గ్రామీణ మహిళలకు శిక్షణలో విత్తనాలు అందిస్తున్న ఏడీఆర్ భరతలక్ష్మీ

అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

పాలకోడేరు: అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త, మరిదిలపై కేసు నమోదు చేసినట్టు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు శనివారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం శృంగవృక్షం గ్రామానికి చెందిన చిన్నారికి, అదే గ్రామానికి చెందిన సబ్బితి రాజేష్‌తో ఏడేళ్ల క్రితం వివాహమైంది. కట్నకానుకలుగా వధువు తల్లిదండ్రులు రూ.90 వేలు ఇచ్చారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన అనంతరం భర్త రాజేష్ చెడు అలవాట్లకు బానిసై అత్త, మరిది సాయంతో అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధిస్తూ, ఇంటి నుంచి గెంటి వేయడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. భర్త రాజేష్, అత్త యశోద, మరిది బాలుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు వికసిత్ భారత్ సంకల్పయాత్ర

పెనుగొండ: దేశమంతా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఆదివారం పెనుగొండ మండలం సిద్ధాంతం, దొంగరావి పాలెంల్లో నిర్వహించనున్నట్లు మండల బీజేపీ అధ్యక్షుడు దొడ్డిపట్ల నాగూర్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 17 వరకూ మండలంలో రోజుకు రెండు గ్రామాల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

పాలకోడేరు: గొల్లలకోడేరుకు చెందిన రాగని నాగలక్ష్మి (33), భర్త కలిసి ఈ నెల 5న భీమవరం బైక్‌పై వెళ్తుండగా, వెనుక నుంచి ఆర్టీసీ బస్ డ్రైవర్ అతి వేగంగా నడుపుతూ ఢీ కొట్టడంతో వారు కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో నాగలక్ష్మికి తీవ్ర గాయాలయ్యాయి. భర్తకు కూడా స్వల్ప గాయాలయ్యాయి. నాగలక్ష్మిని 108 అంబులెన్స్‌లో భీమవరం, అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి వర్గాల నుంచి వచ్చిన సమాచారం మేరకు ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు

ద్విచక్ర వాహనం చోరీ

భీమవరం: భీమవరం పాత బస్టాండ్ సమీపంలో తన ద్విచక్ర వాహనం చోరీకి గురైందని డి.ఫణీంద్ర ఫిర్యాదు చేశాడని టూటౌన్ పోలీసులు తెలిపారు. 5వ తేదీన వాహనం చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఫణికుమార్ తెలిపారు.

8న ఆటో కార్మికుల బంద్

భీమవరం: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే ఆటో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇంటి సత్యనారాయణ అన్నారు. స్థానిక బీవీ రాజు పార్క్ ఆటో యూనియన్ వద్ద నిర్వహించిన సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా ఆటో యూనియన్ పిలుపులో గంగా 8వ తేదీ సోమవారం ఆటో కార్మికుల బంద్ నిర్వహించి, నిరసన వ్యక్తం చేయాలని తెలిపారు. సమావేశంలో పలువురు ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి



కేపీ పాలెంలో ఇంటి లబ్ధిదారునితో మాట్లాడుతున్న హౌసింగ్ ఏఈ ఫణీంద్ర

మొగల్తూరు: ఇంటి నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ ఫణీంద్ర లబ్ధిదారులను ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని కేపీ పాలెం నార్త్ గ్రామంలోని జగనన్న కాలనీలో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ గ్రామంలోని జగనన్న కాలనీలో 27 ఇళ్లు మంజూరు కాగా కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మెగా కంప్లీషన్ డ్రైవ్‌లో భాగంగా జగనన్న కాలనీలో పర్యటించి లబ్ధిదారులతో సమావేశమవుతున్నామన్నారు. ఈ గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయని ఇంటి నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయమని ఆదేశించామన్నారు.

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం



పెనుమదంలో క్రీడాకారులకు కిట్లు అందజేస్తున్న స్థానిక నాయకులు

పోడూరు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో మండల స్థాయికి ఎంపికైన జట్లకు శనివారం కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పితాని చిన్నా స్పోర్ట్స్ కిట్లు, డ్రెస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మండలకన్వీనర్ చిన్నా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో పెనుమదం, అప్పన్నచెరువు సర్పంచ్‌లు తానేటి బాబూరావు, బీరా జ్ఞానకుమారి, పంచాయతీ కార్యదర్శి నరేష్‌బాబు, బీరా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల అందజేత



ఇలపర్రులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పెనుగొండ: విద్యార్థులను సాంకేతికంగా ముందంజలో ఉంచడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఇలపర్రులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల స్థితి గతులను మార్చివేసి నూతన శకానికి నాంది పలికిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపన బోయిన బాబూరావు, సొసైటీ చైర్మన్ వేండ్ర వెంకటేశ్వర్లు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, సచివాలయ మండల కన్వీనరు సాకా సుబ్రహ్మణ్యం, బీసీసెల్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్లు కాసాని శ్రీను, పలివెల శ్రీను, మాజీ ఛైర్ పర్సన్ వేగిరాజు శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ అక్షింతల పంపిణీ



అడవిపాలెంలో ఆయోధ్య బాల రాముని అక్షింతలు పంపిణీ చేస్తున్న మహిళలు

యలమంచిలి: గ్రామాల్లో శ్రీరామ పూజిత అక్షింతలు పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరుగుతుంది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ ప్రాణప్రతిష్ట అక్షింతలను గ్రామాల్లో మహిళలు పంపిణీ చేస్తున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ విజయ మహామంత్రం పఠిస్తూ గడపగడపకు వెళ్లి అక్షింతలతోపాటు, అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర ఫోటో, ఆహ్వానపత్రం అందజేస్తున్నారు. 22న అయోధ్యలో రామప్రతిష్ట జరుగుతుందని, ఆ రోజు వరకు ఈ అక్షింతలను పూజా గదిలో భద్రపరచి రోజూ పూజ చేయాలని చెప్పారు. రామప్రతిష్ట జరిగిన తరువాత అందరూ స్నానమాచరించి ఇంటి పెద్దతో ఈ అక్షింతలు వేయించుకోవాలని చెబుతున్నారు. ఆ రోజు సాయంత్రం తమ ఇళ్ల ముందు ఐదు అంతకన్నా ఎక్కువ దీపాలు వెలిగించి పూజలు చేయాలని వివరిస్తున్నారు.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ



ఆచంట రైతు భరోసా కేంద్రం తనిఖీ చేస్తున్న ఆర్డీవో అంబరీష్

పెనుగొండ: రైతు భరోసా కేంద్రాల్లో రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో గోనే సంచులు అందుబాటులో ఉంటాయని ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ తెలిపారు. శనివారం పెనుగొండ మండలం కొఠాలపర్రు, ఆచంట మండలం ఆచంటల్లోని రైతు భరోసా కేంద్రం, లీలామోహన్ ట్రేడర్స్ రైసుమిల్లులను సందర్శించారు. గోనే సంచులు కొరత లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. రైతులు సైతం కొరత రాకుండా సహకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు బి.గురుమూర్తి రెడ్డి, ఎసీవీ సుబ్రహ్మణ్యం, వ్యవసాయాధికారులు పి.స్పందన, బి.నాగరాజు, జయలలిత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస పూజలు



తిరుప్పావై ప్రవచనం చేస్తున్న నర్సీరత్నం

పాలకొల్లు సెంట్రల్: భక్తి, ప్రేమలతోనే భగవంతుడిని చేరుకోవచ్చని గోదాదేవి ఆచరించి చూపారని ఆధ్యాత్మిక ఉపన్యాసకురాలు గాదె నర్సీరత్నం అన్నారు. ధనుర్మాసం సందర్భంగా స్థానిక చిన గోపురం శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో టీటీడీ వారి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ వారిచే తిరుప్పావై ప్రవచనం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నర్సీరత్నం మాట్లాడుతూ ఆచార్య సంబంధం వల్లే మోక్షం లభిస్తుందన్నారు.

గుంపర్రులో

యలమంచిలి: గుంపర్రు గ్రామంలోని శ్రీభూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామభార్గవ ప్రతి రోజు వేకువజామున తీర్థ బిందిలతో నీరు తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం తులసి పూజ, అమ్మవారికి కుంకుమ పూజ, విష్ణు సహస్ర నామ పారాయణ, గోవింద నామాల పారాయణ చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి దేవేరులను దర్శించుకుంటున్నారు. నెల రోజులపాటు నిర్వహించే ఈ పూజలు జనవరి 14వ తేదీన జరిగే గోదాదేవి కల్యాణంతో ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

పాలకొల్లు అర్బన్: ఎలాంటి ఆదరణ లేని వృద్ధులకు సహాయం చేయడం దేవుని పరిచర్యగా ప్రతీఒక్కరూ భావించాలని పాలకొల్లు మండలం కాపవరం శివారు రాళ్లచెరువుకి చెందిన న్యూలైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక ఛైర్మన్ రెవ. గునుపూడి హనోక్ అన్నారు. నూతన సంవత్సర ఆరాధనలో భాగంగా రాహుల్ వృద్ధాశ్రమంలో శనివారం వృద్ధులకు వస్త్ర దానం చేశారు. ముందుగా కేక్ కట్ చేసి వృద్ధులకు పంచారు. అనంతరం భోజన వితరణ చేశారు. రాహుల్ సామాజిక సేవా సంస్థ నిర్వాహకుడు జోగాడ ఉమామహేశ్వరరావు, కెజియా ఫ్లారెన్స్, యాదిద్య, రెవ. దేవదానం పాల్గొన్నారు.

మోదీ హయాంలో దాడులు పెరిగాయి

నరసాపురం: ప్రధాని మోదీ హయాంలో దేశంలో క్రైస్తవులు, ముస్లింపై దాడులు పెరిగాయని ఏపీ బహుజన ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జి.రాజాసుందరబాబు ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాద విధానాలకు తూట్లు పొడుస్తున్న మోదీ చర్యలు ఖండించాలని కోరుతూ శనివారం స్థానిక లూథరన్ చర్చి వద్ద ఏపీ బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజసుందరబాబు మాట్లాడుతూ మణిపూర్‌లో క్రైస్తవులపై జరిగిన దాడులు దారుణమన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కె.ఏసు, డి.యోహాన్, పేతూరు, ఎస్ విజయ్‌కుమార్, అద్దంకి సురేష్ పాల్గొన్నారు.